# ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

## వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

**బులెటిన్ నెం. XXXII/55/2021**

# రాష్ట్ర రైతాంగానికి

# వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

**తేది: 14.07.2021 (బుధవారం) నుండి 18.07.2021 (ఆదివారం) వరకు**

## గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

## భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

## గత మూడు రోజుల వాతావరణం:

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ అతి భారీ వర్షాలు మరియు చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 25-36 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 19-26 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

## రాబోవు ఐదు రోజుల వాతావరణం:

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ భారీ వర్షాలు మరియు చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 27-33 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 20-25 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**హెచ్చరిక:** రాబోవు ఐదు రోజులలో అక్కడక్కడ ఉరుములు మెరుపులతో కూడిన ఓ మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయి.

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- రాబోవు ఐదు రోజులు అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే సూచనలున్నందున, పంట పొలాల్లో నుండి మురుగు నీటిని తీసివేయాలి.
- కంది పంటను ప్రత్తి మరియు మొక్కజొన్న పంటలలో జులై మొదటి పక్షంలోపు అంతర పంటగా విత్తుకోవాలి.
- మొక్కజొన్న, సోయాచిక్కుడు పంటలను బోదెలు మరియు సాళ్ళు పద్దతిలో జులై 15వ తేదీలోపు విత్తుకోవాలి.
- నీరు సంవృద్ధిగా ఉన్న ప్రాంతాల్లో రైతులు స్వల్పకాలిక వరి రకాల నారుమళ్ళు పోసుకోవడానికి ఇది అనువైన సమయం.
- రైతులు తెలంగాణ సోన (RNR15048) వరి విత్తనాన్ని జూలై 25 వరకు నారు పోసుకోవాలి.
- వరి నారుమళ్ళలో కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలను 200 చ.మీ. నారుమడికి (5 సెంట్లకు) ఒక కిలో చొప్పున నారు పీకే వారం రోజుల ముందు చల్లుకోవాలి.
- తేలిక పాటి నేలల్లో ప్రత్తి మరియు సోయాచిక్కుడును వర్షాధార పంటలుగా సాగు చేయరాదు.
- పెసర, సోయాచిక్కుడు పంటలలో కిలో విత్తనానికి 2.5 గ్రా. కార్బండజిమ్ మరియు 30గ్రా. కార్బోసల్ఫాన్ మందును కలిపి విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి.
- కంది మరియు ప్రత్తి (1:4 లేదా 1:6), కంది మరియు జొన్న (1:4), కంది మరియు సోయాచిక్కుడు (1:7) పంటలను అంతరపంటలుగా సాగుచేసుకోవాలి.

## కూరగాయలు:

- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులు గమనించినట్లైతే, నివారణకు 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- అధిక వర్షాలు మరియు ఆకాశం మేఘావృతమై ఉండడం వలన కూరగాయ పంటల నారుమళ్ళలో నారు కుళ్ళు తెగులు సోకుటకు అనుకూలం. నివారణకు ఈ క్రింది యాజమాన్య పద్ధతులు పాటించవలెను.
    - 3 గ్రా. కాపర్-ఆక్సీ-క్లోరైడ్ మందును ఒక లీటరు నీటికి కలిపి నారుమడిని పూర్తిగా తడపాలి.
    - నారుమళ్ళలో మురుగు నీటి వసతిని ఏర్పాటు చేసుకోవాలి.
    - విత్తే ముందు కిలో విత్తనానికి 5 గ్రా. ఇమిడాక్లోప్రిడ్ మరియు 3 గ్రా. కాప్టాన్ చొప్పున విత్తనా శుద్ధి చేసి నారుమడిలో రసం పీల్చే పురుగులు మరియు ఆకుమచ్చ తెగుళ్ళను నివారించవచ్చును.
    - విత్తనాలను ఎత్తైన నారుమళ్ళలో 10 సెం. మీ ఎడంతో వరుసలలో విత్తుకోవలెను.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

---

ప్రకటన ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం, వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్
ఫోన్. నెం 040-24016901